మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర | సంపుటి : 08 | సంచిక : 167 | శనివారం | 13 - 12 - 2025 | పేజీలు: 8 | వెల: 4


## ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన పవన్ కళ్యాణ్



2 లో..

# ఘనంగా వాజ్ పేయీ విగ్రహావిష్కరణ





మనగళం, కర్నూలు సిటీ : దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయీ విగ్రహావిష్కరణ శుక్రవారం జిల్లా కేంద్రం కర్నూలులో ఘనంగా జరిగింది. అనంతపురం జిల్లా ధర్మవరం నుంచి గురువారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ చేపట్టిన అటల్ -మోడీ సుపరిపాలన బస్సు యాత్ర శుక్రవారం సాయంత్రం కర్నూలు చేరుకుంది. బీజేపీ శ్రేణులు, కూటమి శ్రేణులు పీవీఎన్ మాధవ్ బస్సుయాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కర్నూలు ధర్నా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన వాజ్ పేయీ విగ్రహాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ప్రారంభించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్, రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, పత్తికొండ ఎమ్మెల్యే శ్యామ్ బాబు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, ఏ.పీ.ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర, రాజంపేట పార్లమెంట్ ఇంఛార్జ్, భాజపా సీనియర్ నేత చంద్రమౌళి, బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు అక్కమ్మతోట రామక్రిష్ణ తదితరులు వాజ్ పేయీ విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. తదనంతరం మున్సిపల్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ర్యాలీగా వెళ్లారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మురళీనాయుడు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు నెట్రవట్టి బసవరాజ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఉల్చాల లక్ష్మణ్ నాయుడు, ఆలూరు మండల బీజేపీ అధ్యక్షుడు బసవరాజు, మంత్రాలయం అసెంబ్లీ కో కన్వీనర్ ఈరన్న తదితరులు పాల్గొన్నారు.



## భారత నౌకాదళంలో కొత్త డైవింగ్ సహాయక నౌక

### - స్వదేశీ డిజైన్-తయారీతో మరో ముందడుగు

మన గళం, న్యూఢిల్లీ : భారత్ నౌకాదళం రూపొందించిన తొలి స్వదేశీ డైవింగ్ సహాయక నౌక డీఎస్‌సీ ఎ20 ఈ నెల 16న కొచ్చిలో దక్షిణ నౌకాదళ కమాండ్ ఆధ్వర్యంలో విధుల్లోకి ప్రవేశించనుంది. ఈ నౌకను నౌకాదళాధికారి వైస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా సమక్షంలో అధికారికంగా సేవల్లోకి తీసుకోనున్నారు. దీంతో సముద్ర జలాంతర్గత కార్యకలాపాల్లో నౌకాదళానికి మరో కీలక శక్తి అందుబాటులోకి రానుంది. డీఎస్‌సీ ఎ20 ఐదు డైవింగ్ సహాయక నౌకలలో తొలి నౌకగా, కోల్కతాలోని స్వదేశీ నౌకా నిర్మాణ సంస్థ టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ లిమిటెడ్ నిర్మించింది. తీర ప్రాంతాల్లో జరిగే విస్తృత డైవింగ్ మిషన్లు, లోతట్టు జలస్థాయి పరిశీలన, సహాయక ఆపరేషన్ల కోసం ప్రత్యేకంగా

2 లో..

## విమాన టికెట్ల ధరలను ఏడాది పొడువునా నియంత్రించలేము



- ఇండిగో సంక్షోభం తరువాత ధరల నియంత్రణపై చర్చ
- పండుగల సమయంలో ధరలు పెరగడం సహజం
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

మన గళం, న్యూఢిల్లీ : ఇండిగో సంక్షోభం సమయంలో విమాన టికెట్ల ధరలు విపరీతంగా పెరగడంతో కేంద్రం తాత్కాలిక నియంత్రణలు విధించిన విషయం తెలిసిందే. అయితే విమాన ఛార్జీల నియంత్రణపై కొనసాగుతున్న చర్చలో భాగంగా, ఏడాది పొడువునా టికెట్ ధరలను నియంత్రించడం సాధ్యంకాదని పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు లోక్‌సభలో స్పష్టం చేశారు. మార్కెట్ డిమాండ్, పండుగలు, అత్యవసర పరిస్థితులు వంటి అంశాల నేపథ్యంలో ధరల మార్పులు

2 లో..

# భాజపా నేతలకు ఘన సన్మానం





(మన గళం,కర్నూలు నరసింహారెడ్డి నగర్) : భాజాపా నేతలకు ఘన సన్మానం జరిగింది. రాజంపేట పార్లమెంట్ ఇంఛార్జ్, భాజపా సీనియర్ నేత చంద్రమౌళి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,ఏ.పీ.ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్రలను శుక్రవారం పార్టీ నేతలు కలిశారు. నగరంలోని స్థానిక నరసింహారెడ్డి నగర్ లో ఉన్న హీరా ఇన్ సర్వీస్ అపార్ట్ మెంట్స్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. కొత్తగా పదవులు పొందిన పార్టీ నేతలు మర్యాద పూర్వకంగా నేతలు చంద్రమౌళి, నగరూరు రాఘవేంద్ర లను కలిసి, శాలువాలు కప్పి సత్కరి ంచారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మురళీనాయుడు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు నెట్రవట్టి బసవరాజ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఉల్చాల లక్ష్మణ్ నాయుడు, ఆలూరు మండల బీజేపీ అధ్యక్షుడు బసవరాజు, మంత్రాల యం అసెంబ్లీ కో కన్వీనర్ ఈరన్న తదితరులున్నారు.



# 9 జిల్లాల అభివృద్ధిపై సమీక్ష

- 7 గ్రోత్ డ్రైవర్లతో పరిశ్రమలు-మౌలిక వసతులకు కొత్త రూపు
- పోర్టులు, రైల్వేలు, మెట్రో, హౌసింగ్, హెల్త్‌కేర్-విద్య రంగాల్లో భారీ ప్రణాళికలు
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



మన గళం, అమరావతి : విశాఖపట్నం కేంద్రంగా 9 జిల్లాలను కలుపుకుంటూ రూపొందించిన విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేడు మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాలు ఈ భారీ రీజియన్‌లోకి వస్తాయి. ఈ ప్రాంతం ఆర్థికంగా, పారిశ్రామికంగా, పర్యాటకంగా, వ్యవసాయపరంగా ఏపీ భవిష్యత్‌కు ఇంజిన్‌గా మారాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ఉన్న పరిశ్రమలను బలోపేతం చేయడంతో పాటు కొత్త పరిశ్రమలు, మౌలిక వసతులు, అంతర్జాతీయ ప్రమాణాల ప్రాజెక్టులను తీసుకువచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది. ప్రాంతీయ అభివృద్ధికి 7 గ్రోత్ డ్రైవర్లను నిర్ణయించారుగ్లోబల్ పోర్ట్ కనెక్టివిటీ, నెక్స్ట్‌జెన్ ఐటీ, అగ్రికల్చర్ అగ్రోబేస్డ్ క్లస్టర్లు, టూరిజం, హెల్త్‌కేర్ హబ్, ప్రణాళి కాబద్ధ పట్టణీకరణ-హౌసింగ్, అత్యుత్తమ

2 లో..

## 60 టీటీడీ ఆలయాల్లో అన్నప్రసాద వితరణకు సిద్ధమైన ఏర్పాట్లు

### - భక్తులకు నాణ్యమైన, రుచికరమైన అన్నప్రసాదం లక్ష్యం



మన గళం, తిరుమల : టీటీడీ నిర్వహణలో ఉన్న 60 ఆలయాల్లో భక్తులకు నాణ్యమైన, రుచికరమైన అన్నప్రసాదాన్ని అందించే కార్యక్రమానికి వేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. అన్నప్రసాద వితరణపై ఇప్పటికే ఈవో పలుమార్లు సమీక్షలు నిర్వహించడంతో పాటు, తయారీ, పంపిణీ ప్రక్రియల్లో ధార్మిక సంస్థలు, మఠాలతో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. త్వరలోనే ఈ సంకల్పానికి అధికారిక శ్రీకారం చుట్టనున్నట్లు టీటీడీ అధికారులు వెల్లడిం చారు. 1985 ఏప్రిల్ 6న తిరుమలలో ప్రారంభించిన అన్నప్రసాద సేవ, ఈ దశాబ్దాల్లో విశేషంగా విస్తరించింది. మొదట పాత అన్నదానం కాంప్లెక్స్‌లో నిర్వహించిన ఈ సేవ, 2011 నుంచి అత్యాధునిక వసతులతో రూపొందించిన మాత శ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు అందుతోంది. నవంబర్ 15 నాటికి ఈ ట్రస్ట్ ఖాతాలో రూ. 2,316 కోట్లు డిపాజిట్‌గా ఉండటం టీటీడీ సామాజిక సేవారంగంలో ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది. ప్రస్తుతం తిరుమలలో శ్రీ మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంతో పాటు రాంబగీచ

2 లో..

# భారత నౌకాదళంలో కొత్త డైవింగ్ సహాయక నౌక



రూపకల్పన చేసిన ఈ నౌక అత్యాధునిక డైవింగ్ సాంకేతిక వ్యవస్థలతో సిద్ధంగా ఉంది. భద్రత, సామర్థ్యం, వేగవంతమైన స్పందనుఈ మూడు అంశాల్లోనూ అత్యుత్తమ ప్రమాణాలను చేరుకునేలా నౌకను తయారు చేశారు. ఇది రెండు పొడవైన తొడుగుల నిర్మాణం (కెటమరాన్ రూపకల్పన) తో రూపొందించబడినందున నీటిలో స్థిరత్వం, విస్తృత డెకు ప్రదేశం, అలలలో నిలకడ వంటి ప్రయోజనాలు కలుగుతున్నాయి. సుమారు 390 టన్నుల బరువుతో ఉన్న ఈ నౌక భారత నౌకా నియమావళి ప్రకారం నిర్మించబడింది. విశాఖపట్నంలోని నావల్ సైన్స్ అండ్ టెక్నాలజీ ల్యాబొరేటరీలో దీని నీటిగమన పరీక్షలు, పనితీరును అంచనా వేసే విశ్లేషణలు పూర్తయ్యాయి. డీఎస్‌సీ ఎ20 నౌక ప్రవేశం దేశం సాధిస్తున్న ఆత్మనిర్భరత ప్రయాణంలో మరో ముఖ్యమైన మైలురాయిగా మారింది. నౌకాదళం, స్వదేశీ నౌకానిర్మాణ రంగం, శాస్త్రీయ పరిశోధనా సంస్థల మధ్య సమన్వయం ఎంత బలంగా ఉందో ఈ నౌక ఉదాహరణగా నిలుస్తోంది. డైవింగ్ మిషన్లు, జలాంతర్గత తనిఖీలు, సముద్ర లోతట్టులో సహాయక కార్యకలాపాలు, తీర ప్రాంత ఆపరేషన్లలో నౌకాదళ శక్తి ఈ ప్రవేశంతో మరింత బలపడనుంది. కొచ్చిని కేంద్రంగా చేసుకొని పనిచేయబోయే ఈ నౌక దక్షిణ నౌకాదళ కమాండ్‌కు ప్రధాన సహాయక శక్తిగా మారబోతోంది. భారత సముద్ర రక్షణ వ్యవస్థలో డీఎస్‌సీ ఎ20 కొత్త అధ్యాయానికి నాంది పలికింది.

# విమాన టికెట్ల ధరలను ఏడాది పొడువునా నియంత్రించలేము

సహజమేనని ఆయన పేర్కొన్నారు.

దేశవ్యాప్తంగా టికెట్ ధరలపై శాశ్వత పరిమితులు విధించడం ఆచరణాత్మకంగా ఉండదని మంత్రి తెలిపారు. నియంత్రణలేని మార్కెట్ ప్రయాణికులకు ప్రయోజనం చేకూరుస్తుందని, పోటీ పెరిగితే ఛార్జీలు స్వయంచాలకంగా తగ్గుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటికే విమానయాన రంగంలో అభివృద్ధి సాధించడానికి అనేక దేశాలు కఠిన నియంత్రణలను ఎత్తివేసి ముందుకు సాగిన ఉదాహరణలను కూడా ఆయన ప్రస్తావించారు. విమాన రంగంలో మరిన్ని కంపెనీలు ప్రవేశించడానికి అవకాశాలు కల్పించాలంటే నియంత్రణలను సడలించడం తప్పనిసరి అని మంత్రి అన్నారు. మార్కెట్ డైనమిక్స్ ఆధారంగా ధరలు నిర్ణయించబడితే దీర్ఘకాలంలో ప్రయాణీకులే ప్రధాన లబ్ధిదారులుగా నిలుస్తారని తెలిపారు. విమాన ఛార్జీల నియంత్రణ ఎత్తివేయాలని కోరుతూ ఒక సభ్యుడు ప్రవేశపెట్టిన ప్రైవేట్ మెంబర్ బిల్లుపై స్పందిస్తూ ఆయన స్పష్టత ఇచ్చారు.


అయితే నియంత్రణ సడలింపు ఉన్నప్పటికీ, అసాధారణ పరిస్థితుల్లో ధరల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కేంద్రానికి జోక్యం చేసుకునే పూర్తి అధికారం ఉందని మంత్రి స్పష్టం చేశారు. అవసరమైతే టికెట్ ధరలపై పరిమితులు విధించే అవకాశం చట్టం ఇప్పటికీ ఇస్తుందని తెలిపారు. ప్రయాణికుల ప్రయోజనాలను కాపాడుతూనే, విమానయాన రంగాన్ని మరింత బలపడేలా చేయడం ప్రధాన లక్ష్యమని మంత్రి రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు.

# 60 టీటీడీ ఆలయాల్లో అన్నప్రసాద వితరణకు సిద్ధమైన ఏర్పాట్లు



బస్టాండు, ఏఎంసీ, సీఆర్‌వో, పీఏసీ-1 వద్ద ఫుడ్ కౌంటర్లు, పీఏసీ-2, పీఏసీ-4, పీఏసీ-5 హాల్స్, వైకుంఠం క్యూకాంప్లెక్స్-1, 2 కంపార్ట్‌మెంట్లు, నారాయణగిరి షెడ్‌లు, బయటి క్యూ లైన్లలో అన్నప్రసాద వితరణ జరుగుతోంది. సాధారణ రోజుల్లో 1.80 లక్షల నుంచి 1.90 లక్షల మంది, వారాంతాల్లో 2 లక్షల నుంచి 2.10 లక్షల మంది భక్తులు అన్నప్రసాద సేవను పొందుతున్నారు. తిరుచానూరు అన్నప్రసాద కేంద్రం, తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామి ఆలయ సమీపంలోని వితరణ కేంద్రం, శ్రీనివాసం, విష్ణునివాసం, ఆసుపత్రులు, ఒంటిమిట్టలోని శ్రీ కోందడరామ స్వామి ఆలయంలో కూడా భక్తులకు అన్నప్రసాదం అందిస్తున్నారు. రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రద్దీ దృష్ట్యా టీటీడీ చేపడుతున్న ఈ ఏర్పాట్లు వారికి మరింత సౌకర్యాన్ని కల్పించనున్నాయి.

# 9 జిల్లాల అభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష




మౌలిక వసతులు. ఈ డ్రైవర్లపై ఆధారపడి భవిష్యత్తు నిర్మించబడనున్నట్లు అధికారులు వివరించారు.

పోర్టుల అభివృద్ధి ఈ రీజియన్ బలం. ఇప్పటికే కార్యకలాపాల్లో ఉన్న విశాఖపట్నం పోర్ట్, గంగవరం పోర్ట్, కాకినాడ డీప్‌వాటర్ పోర్ట్, కాకినాడ యాంకరేజ్ పోర్టులతో పాటు కొత్తగా కాకినాడ గేట్‌వే పోర్ట్ మరియు మూలపేట పోర్ట్ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. దీని ద్వారా ఏపీ తూర్పు తీరంలోని మొత్తం పోర్ట్ నెట్‌వర్క్ దేశంలోనే అత్యంత శక్తివంతంగా మారనుంది. రవాణా మౌలిక వసతుల్లో భారీ పెట్టుబడులు ఉండనున్నాయి. వేర్ లో 7 కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టులు ప్రతిపాదించగా, 9 ప్రధాన రహదారి ప్రాజెక్టులు చేపడతారు. విశాఖ మెట్రోను 77 కి.మీ. మేర విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఈ విస్తరణతో మెట్రో రవాణా మాత్రమే కాదు అర్బన్ కనెక్టివిటీ, రవాణా సామర్థ్యం కూడా పెరిగే అవకాశం ఉంది.

పరిశ్రమల అభివృద్ధిలో భాగంగా 12 మాన్యుఫాక్చరింగ్ సెంటర్లు, 18 వ్యవసాయ ఆధారిత ప్రాంతాలు, ప్రపంచ స్థాయి నర్సరీలు, ఫుడ్ పార్కులు, ఆక్వా పార్క్ ఏర్పాటు ప్రతిపాదించారు. చేపల ఉత్పత్తులు, ప్రాసెసింగ్, ఎగుమతుల కోసం 5 ఆధునిక ఫిషింగ్ హార్బర్ల అభివృద్ధి కూడా ప్రణాళికలో ఉంది. ఇవి తీర ప్రాంత ఆర్థిక వ్యవస్థను గణనీయంగా బలోపేతం చేయనున్నాయి.

పట్టణీకరణ హౌసింగ్ రంగంలో వేర్ ఒక పెద్ద మార్పుకు సాక్ష్యం కానుంది. మొత్తం 7.5 లక్షల ఇళ్ల నిర్మాణం, 10 వేల హోటల్ రూము సామర్థ్యం, 50 వేల ఎకరాల పారిశ్రామిక భూమి, 50 మిలియన్ చదరపు అడుగుల ఐటీ ఆఫీస్ స్పేస్, 60 మిలియన్ చదరపు అడుగుల గిడ్డంగుల నిర్మాణం వంటి భారీ లక్ష్యాలు యాక్షన్ ప్లాన్‌లో ఉన్నాయి. పరిశ్రమలకు అవసరమైన లాజిస్టిక్స్-వేర్‌హౌసింగ్ నెట్‌వర్క్ అందించే ప్రణాళిక ఇది. విద్య, నైపుణ్య అభివృద్ధి, ఆరోగ్య రంగాలకు కూడా ప్రాధాన్యం ఇవ్వబడింది. 20 వరకు మెడికల్, ఐటీ, స్కిల్లింగ్ కాలేజీల స్థాపనను ప్రభుత్వం ప్రతిపాదించింది. ఆరోగ్య సేవలను బలోపేతం చేసేందుకు 5,000 హాస్పిటల్ బెడ్స్ ఏర్పాటు చేయనున్నారు. ఈ చర్యలతో రీజియన్‌లో మానవ వనరుల నాణ్యత, ఆరోగ్య భద్రత గణనీయంగా పెరుగుతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి. ఎట్టకేలకు రాష్ట్ర భవిష్యత్ ఆర్థిక వృద్ధికి భారీ పునాది వేయనున్న ప్రాజెక్టుగా నిలవనుంది. పోర్టులు, రైల్వేలు, పరిశ్రమలు, వ్యవసాయం, అర్బన్ డెవలప్‌మెంట్ ఇవన్నీ కలిపి విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ భారతదేశంలోనే అత్యాధునిక ఆర్థిక మండలాల్లో ఒకటిగా మారనుందనే ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు.

# కూటమి నిర్లక్ష్యం రాస్తే రామాయణం... వింటే మహాభారతం: వైఎస్ షర్మిల

- ప్రధాని మోదీపై షర్మిల మండిపాటు
- రైతులు, విద్యార్థులు, రోగుల బాధలు ఎందుకు కనిపించడం లేదన్న ప్రశ్న
- విభజన హామీల అమలు, ప్రత్యేక హెూదా కోసం డిమాండ్

మన గళం, అమరావతి : కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలు, నిర్లక్ష్యంపై ప్రధాని స్పందించకపోవడం ఆశ్చర్యకరమని ఆమె ట్విటర్ వేదికగా ప్రశ్నించారు. రాష్ట్ర పరిస్థితులు రోజురోజుకూ దిగజారుతున్నప్పటికీ ప్రధాని ఎందుకు కళ్లుమూసుకుపోతున్నారో ప్రజలకు అర్థం కావడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతులు గిట్టుబాటు ధరలు లేక పంటలను తగలబెడుతున్న పరిస్థితి, తుఫాన్ల ధాటికి నష్టం చవిచూసినప్పటికీ ఉపశమన చర్యలు లోపించడయివి అన్ని మోదీకి కనిపించకపోవడం ఆశ్చర్యకరమని షర్మిల విమర్శించారు. వెల్ఫేర్ హాస్టళ్లలో విద్యార్థుల మరణాలు, ఫీజు రీయింబర్స్ ఆలస్యంతో విద్యార్థులు పడుతున్న కష్టాలు, ఆరోగ్యశ్రీ నిలిపేయడంతో రోగుల జీవితాలు దెబ్బతింటున్నా కేంద్రం స్పందించకపోవడంపై ఆమె మండిపడ్డారు. సూపర్ సిక్స్ హామీల పేరిట కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలు, మాటలకే పరిమితమైన పాలన రాష్ట్ర ప్రజలకు భారమైందని ఆమె పేర్కొన్నారు. "రాష్ట్రంలో కూటమి నిర్లక్ష్యం రాస్తే రామాయణం వింటే మహాభారతం" అని షర్మిల చేసిన వ్యాఖ్యా రాజకీయం వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రజల హక్కులను, విభజన హామీలను కూటమి ప్రభుత్వం తాకట్టు పెట్టిందని ఆమె ఆరోపించారు. రాష్ట్రానికి ప్రత్యేక



హెూదా వెంటనే ఇవ్వాలని, విభజన హామీలను అమలు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. అమరావతిని ఢిల్లీ కంటే మెరుగైన రాజధానిగా తీర్చిదిద్దేందుకు అవసరమైన నిధులను కేంద్రం వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రజల సమస్యలపై స్పందించే సామర్థ్యం కోల్పోయిన కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తూ తన పోరాటం కొనసాగుతుందని షర్మిల స్పష్టం చేశారు.

# ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన పవన్ కళ్యాణ్

- అనుమతి లేకుండా మార్ఫింగ్ దుర్వినియోగంపై పిటిషన్
- 48 గంటల్లో లింకులు సమర్పించాలని సోషల్ మీడియా సంస్థలకు ఆదేశాలు
- తప్పుడు కంటెంట్ తొలగింపుపై కఠిన వ్యాఖ్యలు చేసిన న్యాయస్థానం

మన గళం, న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, సినీనటుడు పవన్ కళ్యాణ్ తన వ్యక్తిత్వ హక్కులను (పర్సనాలిటీ రైట్స్) కాపాడాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన అనుమతి లేకుండా తమ ఫోటోలు, వీడియోలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో మార్ఫింగ్ చేసి దుర్వినియోగం చేస్తున్న సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై చర్యలు తీసుకోవాలని ఆయన పిటిషన్‌లో కోరారు. సోషల్ ప్లాట్‌ఫామ్‌లలో పెరుగుతున్న తప్పుడు కంటెంట్ తన ఇమేజ్‌కు నష్టం కలిగిస్తోందని పవన్ పేర్కొన్నారు. పవన్ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పవన్ కళ్యాణ్ ఫోటోలు, వీడియోలను ఉపయోగించి తయారు చేస్తున్న తప్పుడు కంటెంట్‌కు సంబంధించిన లింకులను 48 గంటల్లోగా తమకు అందించాలని సోషల్ మీడియా కంపెనీలను ఆదేశించింది. ఆ లింకులపై వారం రోజుల్లో తగిన చర్యలు తీసుకుని దుర్వినియోగ కంటెంట్‌ను తొలగించాలన్నది కోర్టు స్పష్టమైన సూచన. ఇటీవల ఎఐ ఆధారిత మార్ఫింగ్, డీప్‌ఫేక్‌ల రూపంలో సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు పెరుగుతున్న నేపథ్యంలో ఇది ఒక ముఖ్య నిర్ణయంగా భావిస్తున్నారు. వ్యక్తిత్వ హక్కులను రక్షించడం ప్రస్తుతం సమాజంలో అత్యంత కీలకమని, అనధికారికంగా వ్యక్తుల ఇమేజ్‌ను దెబ్బతీసే చర్యలను నివారించాల్సిన అవసరం ఉందని హైకోర్టు పేర్కొంది. ఈ కేసుపై తదుపరి విచారణను డిసెంబర్ 22కు వాయిదా వేస్తూ, మధ్యంతర ఆదేశాల రూపంలో పవన్ కళ్యాణ్‌కు హైకోర్టు తాత్కాలిక ఊరటనిచ్చింది.



సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడంలో ఇది ఒక ప్రముఖ చట్టపరమైన ముందడుగుగా భావిస్తున్నారు.


# బస్సు ప్రమాద బాధితులను పరామర్శించిన మంత్రి అనిత

మన గళం డెస్క్ : చింతూరు ఘాట్ రోడ్ ప్రాంతంలో జరిగిన ప్రైవేటు బస్సు ప్రమాదం బాధితులను మంత్రి అనిత వంగలపూడి శుక్రవారం చింతూరు ఏరియా ఆస్పత్రిలో పరామర్శించారు. గాయపడిన ప్రయాణికులకు అందుతున్న చికిత్స, ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యసిబ్బందిని ఆమె అడిగి తెలుసుకున్నారు. ప్రమాద తీవ్రత దృష్ట్యా బాధితులకు అత్యుత్తమ వైద్యసదుపాయాలు అందించాలని ఆస్పత్రి అధికారులను మంత్రి ఆదేశించారు. గాయాల తీవ్రతను పరిశీలించిన అనంతరం, బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాజమండ్రిలోని వైద్యులను తక్షణమే చింతూరుకు రప్పించేలా చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. తీవ్రమైన గాయాలతో బాధపడుతున్నవారికి ప్రత్యేక వైద్య బృందాలు ఏర్పాటు చేయబడినట్టు వెల్లడించారు. చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితి నిత్యం సమీక్షించబడుతున్నదని ఆమె పేర్కొన్నారు. కోలుకునే అవకాశం ఉన్న వారిని సురక్షితంగా వారి గమ్యస్థానాలకు పంపించేందుకు రవాణా సదుపాయాలు కూడా సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలోని రోడ్డు పరిస్థితులు, రాత్రి సమయంలో ప్రయాణాలకు ఉన్న ప్రమాదాలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వెంటనే ప్రభావం చూపేలా ఈ రోజు నుంచే ఘాట్ రోడ్‌పై రాత్రిపూట ప్రయాణాలను పూర్తిగా నిలిపివేసినట్లు మంత్రి ప్రకటించారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## 15వ తేదీన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

– జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో డిసెంబర్ 15 వ తేదీ సోమవారం ఉదయం 9-30 గంటలకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల రెవెన్యూ, డివిజనల్ కార్యాలయాలు, మునిసిపల్ కార్యాలయాల్లోనూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలు అక్కడే పరిష్కరించడం జరుగుతుందని, వాటి కోసం ఇబ్బందులు పడి జిల్లా కేంద్రానికి రాకుండా, మండల స్థాయి ప్రజా పరిష్కార వేదికను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు.

## తుంగభద్ర నీటి నిలిపివేతపై ప్రత్యామ్నాయ చర్యలు

– నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : వచ్చే ఏడాది జనవరి 10 తర్వాత తుంగభద్ర నది ద్వారా అందే నీటి పారుదల నిలిపివేయనున్న నేపథ్యంలో నగర ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు వెంటనే తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఇంజనీరింగ్ విభాగం, అమెనిటీస్ విభాగం, తాగునీటి విభాగ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుంగభద్ర నీటి నిలిపివేత అనంతరం వేసవి కాలంలో నగరానికి అవసరమైన నీటి సరఫరా నిరాటంకంగా కొనసాగించేందుకు ట్యాంకుల శుభ్రపరిచే పనులు, ప్రత్యామ్నాయ బోర్లు, మోటారుల మరమ్మతులు, పవర్ బోర్ల వినియోగం, ట్యాంకర్ సప్లై వంటి చర్యలను ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. లీకేజీలను పూర్తిగా నియంత్రించి, పైపులైన్ మరమ్మతులను రోజువారీగా పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, ఏఈలు, ట్యాబ్ ఇంస్పెక్టర్లు, ఫిట్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మీనోత్సవం





మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు మండల పరిధిలోని సుంకేసుల గ్రామం రంగస్వామి దేవాలయం వద్ద ఉన్న పుష్కరఘాట్ వద్ద శుక్రవారం మీనోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి గంగమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 2.50 లక్షల చేప పిల్లలను సుంకేసుల రిజర్వాయరులోకి విడుదల చేశారు. కార్యక్రమంలో కర్నూలు జిల్లా మత్యశాఖ డిప్యూటీ డైరక్టరు డాక్టర్ వీవీ రంగనాథ బాబు, నంద్యాల జిల్లా జాయింట్ డైరక్టరు హీరా నాయక్ పరిశీలకులు), గూడూరు మత్స్య సహకార సంఘం ప్రెసిడెంట్ శ్రీనివాసులు, బెస్త కార్పొరేషన్ డైరక్టర్లు బెస్త రామాంజ నేయులు, భాస్కర్, సుంకేసుల మత్స్య సహకార సంఘం ప్రెసిడెంట్ శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ గిడ్డమ్మ, సుంకేసుల మత్స్య అభివృద్ధి అధికారి మద్దిలేటి, గాజులదిన్నె మత్స్య అభివృద్ధి అధికారి నాగరాజుగారు, వీఆర్ ఓ మల్లేశ్వరి, పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి, మత్స్యకారులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీపై ఫిర్యాదులు రాకూడదు

– జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి




మనగళం, కర్నూలు కలెక్టరేట్ : పెన్షన్ పంపిణీ కి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు రాకూడదని, వస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను హెచ్చరించారు. శుక్రవారం మంత్రాలయం, ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు నియోజకవర్గాల ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ లు, పెన్షన్ పంపిణీ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెన్షన్ పంపిణీ కి సంబంధించి కొన్ని చోట్ల ఇంటింటికీ వెళ్ళి పంపిణీ చేయడం లేదని, డబ్బులు వసూలు చేస్తున్నారని, సరిగా ప్రవర్తించడం లేదని ఐవీఆర్ఎస్ ద్వారా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఇలాంటి ఫిర్యాదులు వచ్చిన ప్రాంతాలకు వారంలో మూడు సార్లు ఎంపిడిఓ లు, డిఆర్డీఏ పిడి వెళ్ళి విచారించి, నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చే నెల నుండి ఇలాంటి ఫిర్యాదులు రాకూడదని, వస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి నెల ఉదయం 7 గంటలకే పెన్షన్ పంపిణీ ని ప్రారంభించాలని, అవినీతికి తావు లేకుండా, ఇంటింటికీ వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేయాలన్నారు. అలాగే అన్న క్యాంటీన్ లలో కూడా నాణ్యమైన భోజనాన్ని అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈవో నాసర రెడ్డి, డి ఆర్ డి ఏ పిడి రమణా రెడ్డి, మునిసిపల్ కమిషనర్ విశ్వనాథ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రుల్లో పారిశుధ్యం మెరుగుపడాలి

– వార్డులు,పరిసరాలను శుభ్రంగా ఉంచాలి– జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

మనగళం, కర్నూలు సిటీ : ప్రభుత్వ సర్వజన వైద్యశాల, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లలో పారిశుధ్యం మరింత మెరుగుపరచాలని, వార్డులు, ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పారిశుధ్య నిర్వహణ ఏజెన్సీలను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ సర్వజన వైద్యశాల, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల పారిశుధ్య నిర్వహణ అంశంపై అధికారులు, ఏజెన్సీ లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో పారిశుధ్య నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం ఐవిఆర్ఎస్ కాల్ ద్వారా ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ సేకరిస్తోందన్నారు. ఈ అంశంపై నెగెటివ్ ఫీడ్ బ్యాక్ ఎక్కువగా వస్తోందని, పారిశుధ్యం మెరుగు పరచకపోతే ఏజెన్సీ లను మార్చే విధంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పారిశుధ్య కార్మికుల అటెండెన్స్ 100 శాతం ఉండాలన్నారు. పారిశుధ్య కార్మికులు పేషెంట్ లను డబ్బులు అడగడం లాంటివి చేయకూడదన్నారు. అదేవిధంగా కార్మికులకు ఇచ్చే మెటీరియల్ నాణ్యతగా ఉండాలని కలెక్టర్ ఏజెన్సీ లను ఆదేశించారు. కార్మికులకు వేతనం ఇవ్వడంలో ఆలస్యం చేయకూడదన్నారు. ఎమ్మిగనూరు ఏరియా హాస్పిటల్ లో పారిశుధ్య కార్మికులు ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ వేయడం లేదని, సంబంధిత ఏజెన్సీ కి నోటీస్ లు జారీ చేయాలని కలెక్టర్ డిసిహెచ్ఎస్ ను ఆదేశించారు. ప్రతి రోజు వైద్య సిబ్బంది హాజరుతో పాటు పారిశుధ్య కార్మికుల ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ నివేదికలను పంపాలని సూచించారు. సిహెచ్సి లలో డెలివరీ లు ,సర్జరీ లు, ఈహెచ్ఆర్ లో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ డిసిహెచ్ఎస్ ను ఆదేశించారు. జనవరి 5 వ తేది నాటికి ఈహెచ్ఆర్ లో 90 శాతం పురోగతి తీసుకొని రావాలన్నారు.. అదే విధంగా ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ ఖచ్చితంగా 100 శాతం ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి సింధు సుబ్రమణ్యం, ఏజెన్సీ లు తదితరులు పాల్గొన్నారు.

## పౌరుల బాధ్యత సెమినార్ ను జయప్రదం చేయండి

మనగళం, కర్నూలు సిటీ : లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక, అలిండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రేపు ఉదయం 11:00 గం. లకు టీజీవీ కళాక్షేత్రంలో “రాజ్యాంగం సవాళ్లు – పౌరుల బాధ్యత “ సెమినార్ నిర్వహిస్తున్నామని లౌకిక, రాజ్యాంగ పరిరక్షణ వేదిక గౌరవ సలహాదారు డా. మన్సూర్ రెహ్మాన్, కన్వీనర్ నరసింహ, అలిండియా రాష్ట్ర అధ్యక్షులు కుమార్, రాష్ట్ర నాయకులు లక్ష్మణ్, ప్రజాహిత వేదిక కన్వీనర్ మురళి, నాయకులు దివాకర్ తెలిపారు. సెమినార్ కు ముఖ్య అతిథిగా మద్రాస్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి కె. చంద్రు హాజరవుతారని, కర్నూల్ ప్రజలు, మేధావులు, లాయర్లు, విద్యార్థులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

– జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



మనగళం, కర్నూలు సిటీ : జిల్లాలో డిసెంబర్ 21న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కు సంబంధించి జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలందరికీ పోలియో వ్యాక్సిన్ ఇవ్వాలన్నారు. డిసెంబర్ 21 వ తేదీన బూత్ స్థాయి లో పోలియో చుక్కలను వేస్తారని, ఆ రోజు మిస్ అయిన పిల్లలకు 22,23 తేదీల్లో రోజులు ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు అయ్యేలా విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. గుడి, మసీదు, చర్చి లతో పాటు నాలుగు రోడ్ల కూడలిలో, తదితర ప్రదేశాల్లో ఆటోల ద్వారా చేయాలని, అలాగే కేబుల్ టీవీ ద్వారా ప్రచారం చేయించాలని, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లు, ఎంపిడిఓ లను ఆదేశించారు. ఐసిడిఎస్ శాఖకు సంబంధించి అంగన్వాడీ టీచర్లు ఆశా, ఏఎన్ఎం ల సేవలు వినియోగించుకొని అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న పిల్లలు అందరికీ పోలియో చుక్కలు వేయించాలన్నారు. ముందుగానే ఈ విషయాన్ని తల్లిదండ్రులకు తెలియచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మిస్ అయిన పిల్లలకు మరుసటి రోజు ఇంటింటికీ వెళ్ళి పోలియో చుక్కలు వేయించాలన్నారు. గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీల ద్వారా టామ్ టామ్ ద్వారా తెలియజేసే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎంపిడిఓ లు, తహసీల్దార్లు, సచివాలయ సిబ్బంది, మెడికల్ ఆఫీసర్లు, ఎన్జీవో లు, మహిళా సంఘాల సభ్యులు అందరూ ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా తగిన చర్య లు తీసుకోవాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్లలో ప్రయాణం చేస్తున్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించే ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ వెంకటనారాయణమ్మ , డిఎంహెచ్వో డాక్టర్ భాస్కర్ , ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు , డిసిహెచ్ఎస్ డాక్టర్ జఫ్రుల్లా ,జిల్లా మలేరియా ఆఫీసర్ డాక్టర్ నూకరాజు , కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ , డిపిఓ భాస్కర్, డీఈవో సుధాకర్ , డ్వామా పిడి వెంకటరమణయ్య , లయన్స్ క్లబ్ తరపున రాయపాటి శ్రీనివాసరావు , ఐఎంఏ తరపున డాక్టర్ మనోజ్ కుమార్ , మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నాగప్రసాద్ బాబు , ఎన్టీఆర్ ఆరోగ్య సేవ కోఆర్డినేటర్ డాక్టర్ భాస్కర్ రెడ్డి , రైల్వే హెల్త్ సూపరింటెండెంట్ మణిమాల, ఐసిడిఎస్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల పత్రాలు ప్రభుత్వానికి సమర్పించేందుకు సిద్ధం

మనగళం, కర్నూలు సిటీ : ప్రజల విద్య, వైద్యం, సంక్షేమ హక్కుల రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కోటి సంతకాల ప్రజా ఉద్యమం చారిత్రాత్మక విజయాన్ని సాధిస్తున్నదని వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్.వి. మోహన్ రెడ్డి గారు తెలిపారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి ఇంటిని చేరుతూ సేకరించిన కోటికి పైగా సంతకాల వినతిపత్రాలు ఇప్పుడు ప్రభుత్వానికి సమర్పించేందుకు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా అందిస్తున్న ఈ సంతకాలు ప్రభుత్వంపై ప్రజల నిరసనను, వారి న్యాయమైన డిమాండ్లపై ఉన్న ఆవశ్యకతను స్పష్టంగా చూపిస్తున్నాయన్నారు. ఈ వినతిపత్రాల ద్వారా ప్రజలు కోరుతున్నది రాజకీయ ప్రయోజనాలు కాదని, విద్యా,వైద్యాల పరిరక్షణ, బకాయిల విడుదల, సామాన్య ప్రజలకు ఉపశమనమేనని గట్టిగా తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల మనోగతాన్ని గౌరవించాలని ఎస్.వి. మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. స్పందన లేకుంటే ఈ వినతిపత్రాలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పెద్ద ఎత్తున ఆందోళనలు కూడా నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజలే నడిపిస్తున్న ఈ మహా ఉద్యమంలో వేలాది మంది యువత, మహిళలు, విద్యార్థులు, వృత్తిదారులు భాగస్వామ్యం కావడం ప్రత్యేకతగా నిలిచిందని పేర్కొన్నారు.

# సూర్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు





మనగళం, కర్నూలు సిటీ : కర్నూలులోని సూర్యనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అనఘాష్టమి సందర్భంగా దత్తాత్రేయ స్వామి మూల విగ్రహమునకు ప్రాతః కాలంలో అభిషేకం, అర్చనలు చేశారు. అదేవిధంగా సామూహిక అనఘాష్టమి వ్రతాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వ్రతములను ఆచరించి అనఘాదేవి సమేత అనఘాస్వామి వార్ల కృపకు పాత్రులయ్యారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. అన్న ప్రసాదవితరణ చేశారు. అన్న ప్రసాద వితరణకు డాక్టర్ యూ ప్రేమ్ కుమార్, శ్రీదేవి దంపతులు, డాక్టర్ సీఏ నగేష్ వర్మ, రాజేశ్వరి దంపతులు తమవంతు సహకారం అందించారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత తప్పనిసరి

**– జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

మనగళం, నంద్యాల: జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందుతున్న ప్రజా విజ్ఞప్తులను నిర్ణీత గడువులో నాణ్యతతో పరిష్కరించడం తప్పనిసరి... అని ఆ దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సెల్ లో పిజిఆర్ఎస్ బృంద అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే ప్రతి విజ్ఞప్తిని అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని, సంబంధిత సమస్యకు పరిష్కారం అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో ఉండాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో ప్రజల సంతృప్తి స్థాయి 82.27 శాతంగా నమోదైందని, ఈ శాతాన్ని మరింతగా పెంచేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అర్జీల పరిష్కారంలో పారదర్శకత, వేగం, నాణ్యతపై పర్యవేక్షణ వుండాలని స్పష్టం చేశారు. పిజిఆర్ఎస్ టీమ్ సభ్యులు గ్రీవెన్సుల స్వీకరణ, పరిష్కార విధానం, ఆడిట్ ప్రక్రియల వివరాలను కలెక్టర్‌కు సమర్పించగా, ఆమె వాటిని శ్రద్ధగా పరిశీలించి తగిన సూచనలు చేశారు. జిల్లాలో అర్జీల పరిష్కార విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు శాఖల మధ్య సమన్వయం కీలకమని పేర్కొన్నారు. అర్జీలను కేవలం మొక్కుబడి రీతిలో క్లోజ్ చేయడం కాకుండా, క్షేత్ర స్థాయిలో సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు నిరంతర ఫాలోఅప్ చేయాలని టీమ్ సభ్యులకు ఆదేశించారు. ప్రజలు పూర్తిగా సంతృప్తి చెందే



విధంగా పరిష్కారాలు ఉండాలని, ఈ దిశగా ప్రతి అధికారి బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, పిజిఆర్ఎస్ టీమ్ సభ్యులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.ఖ

# బ్యాంకర్లు రైతులకు ఆర్థిక సహకారం అందించాలి

**– సంక్షేమ పథకాల అమలుకు చేయూతనివ్వాలి – నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మనగళం, నంద్యాల : జిల్లాలో రైతులు, స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగే లబ్ధిదారులకు బ్యాంకులు మరింత ప్రోత్సాహకరంగా రుణాలు మంజూరు చేసి ఆర్థిక బలోపేతానికి దోహదపడాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (డీసీసీ), డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (డీఎల్ఆర్ సీ) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆర్బీఐ ఎల్డీఓ నవీన్, నాబార్డ్ డిడిఎం కార్తీక్, డిసిసిబీ సీఈఓ రామాంజనేయులు, ఎల్డిఎం రవీంద్రకుమార్, లైన్ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు రూ.15,120.09 కోట్ల రుణ లక్ష్యాలు నిర్దేశించబడగా, ఇప్పటి వరకు రూ.10,518.67 కోట్లు మాత్రమే సాధించారని, మిగిలిన లక్ష్యాలను నిర్ణీత గడువులోనే పూర్తి చేసేందుకు బ్యాంకులు ప్రత్యేక ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ – ఆర్థిక పథకాల ప్రయోజనాలు లబ్ధిదారులకు చేరేందుకు బ్యాంకులు ముందుకు రావాలని సూచించారు. ముఖ్యంగా పిఎం సూర్యఘర్ పథకంలో జిల్లాలో ఇప్పటి వరకు 2,200 సౌర ఫలకాలు మాత్రమే ఏర్పాటు చేసిన విషయాన్ని కలెక్టర్ గుర్తుచేశారు. గ్రామాలవారీగా లక్ష్యాలు నిర్దేశించి, బ్యాంకులు రుణాలు అందిస్తే జిల్లాలో 100 శాతం ఇళ్లకు సోలార్ ఫలకాలు ఏర్పాటు చేసే అవకాశం ఉందని, తద్వారా గ్రామానికి కేంద్ర ప్రభుత్వం కోటి రూపాయల వరకు ప్రోత్సాహకం అందించే అవకాశం ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నప్పటికీ, ప్రధానమంత్రి ఉపాధి కల్పన, ఎంఎస్ఎంఈ, సిసిఆర్సి రుణాల మంజూరు విషయంలో పురోగతి తక్కువగా ఉందని కలెక్టర్ వివరించారు. విద్యా, హౌసింగ్ రుణాలపై కూడా బ్యాంకర్లు దృష్టి పెట్టాలని సూచించారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలంకు వచ్చే భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, పెచ్చెరువు, బైర్లూటి, నాగలూటి, హటకేశ్వరం ప్రాంతాల చెంచు ప్రజలకు దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు రుణ సహాయం అందించాలని బ్యాంకర్లను సూచించారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఆటో డ్రైవర్స్ సేవ వంటి పథకాల్లో 1,74,257 మంది




లబ్ధిదారులకు ఈ%-%కెవైసీ పూర్తి కాకపోవడం వల్ల నగదు జమ కాలేదని, ఇప్పటి వరకు 36,317 మంది మాత్రమే పూర్తిచేసామని, ఇంకా 1,37,940 మంది లబ్ధిదారుల ఈ%-%కెవైసీలు పూర్తి చేయాల్సి ఉందన్నారు. వీటి పూర్తి చేయడంలో బ్యాంకులు వేగవంతమైన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. జిల్లాలో నిర్మిస్తున్న బహుళ ప్రయోజన గోదాములకు రహదారులు, డ్రైయింగ్ ప్లాట్‌ఫార్ములు అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని, దీనిపై బ్యాంకర్లు పెట్టుబడులు, రుణ సదుపాయాల రూపంలో దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. ఖరీఫ్ 2026, రబీ 2026%-%27 పంటల ఎకరాకు ఆర్థిక ప్రమాణాలు, అలాగే పశుసంవర్థక, మత్స్య రంగాలకు సంబంధించిన తలసరి పెట్టుబడి 2026%-%27 ప్రణాళికలు సమావేశంలో ఖరారు చేశారు. నాబార్డ్ డిడిఎం కార్తీక్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు చెందిన పోస్టర్లను బ్యాంకుల్లో ఏర్పాటు చేయడం ద్వారా అవగాహన పెరిగి, ఎక్కువమంది లబ్ధిదారులు ప్రయోజనం పొందగలరని తెలిపారు. అలాగే ఎఫ్పిఓలకు రుణ సదుపాయాలు అందిస్తే పెద్ద సంఖ్యలో రైతులకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. అనంతరం నాబార్డు టర్మ్ రుణాలకు సంబంధించిన పుస్తకాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

## ఆలూరులో ఆదోని ను జిల్లా చేయాలని దీక్షలు

**– మద్దతు తెలిపిన వైసీపీ ఎమ్మెల్యే వీరుపాక్షి.**





( ఆలూరు మనగళం ): ఆలూరు మండల కేంద్రంలో అంబేద్కర్ సర్కిల్ నందు ఆదోని జిల్లా సాధనకై జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆలూరులో చేస్తున్న ధర్నాకి తమవంతు మద్దతు తెలిపిన వైసీపీ ఎమ్మెల్యే వీరుపాక్షి. సందర్భంగా వీరుపాక్షి మాట్లాడుతు ఆదోని జిల్లా కావడానికి అన్నివిధాలా అర్హత కల్గింది అన్నారు. రాయలసీమలో పచ్చిమ ప్రాంతమైన 5 నియోజకవవర్గాలను సిఎం దృష్టి ఉంచి, ఆదోని ని జిల్లా కేంద్రంగా చేయాలని కోరారు. లేదంటే మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రానున్నారోజుల్లో వైసీపీ మొదటి హామీగా, ఆదోని జిల్లా చేయించుకుంటాం అన్నారు. ఈ ధర్నా ఆదోని జిల్లాగా ప్రకటించేవరకు మా పోరాటం ఆపమని, మా హక్కు ఆదోని ను జిల్లాగా అమలు చేసేవరకు, వీలైతే అమరావతిలో కూడ ధర్నాకు కూర్చుంటాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు కత్తి రామంజి, వైసీపీ కన్వినర్ మల్లికార్జున, భాస్కర్ నాయుడు, రవి, తిక్కస్వామి, జర్నలిస్ట్ సంఘం నాయకులు స్వరూప్, శ్రీధర్, రాజేష్ నాయుడు, సుంకన్న, వాల్మీకి వీరేష్, గోపాల్ నాయుడు, చిన్న, సోమన్న, చంద్రబాబు, మల్లిస్వామి, చంద్ర, గోపాల్, రామ్ మోహన్, ఆనంద్, ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అంకాళమ్మ వారికి విశేష పూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి ఈ రోజు ( 12.12.2025) ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, జలముతో విశేషఅభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

## గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యం



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండలం పరిధిలోని లద్దగిరి గ్రామ సమీపంలో హంద్రీనీవా సుజల స్రవంతి కాలువలో గుర్తుతెలియని మగ శవం లభ్యమైనట్లు ఎస్సై డివై స్వామి తెలిపారు హంద్రీనీవా కాలువలో దేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు మృతుడి వయస్సు 30 ఏళ్లు ఉంటుందన్నారు. కోడుమూరు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి యొక్క వివరాలు తెలిసినాయెడల కోడుమూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్ 9121101070, కోడుమూరు ఎస్సై ఫోన్ నెంబర్ 9121101071 లకు సమాచారం ఇవ్వాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు

# జిల్లాస్థాయి సైన్స్, కౌశల్ పోస్టర్ నందు 2 వ ప్రైజు వచ్చినందుకు అభినందించిన ప్రధానోపాధ్యాయుడు

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలోని స్థానిక జివిఆర్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న, విక్రమ్ ఎనిమిదో తరగతి సి సెక్షన్ విద్యార్థికి, జిల్లాస్థాయి సైన్స్, కౌశల్ పోస్టర్ నందు, జిల్లా స్థాయి 2 వ,ప్రైజు వచ్చినందుకు, విద్యార్థి తో పాటు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్రుడు మరియు ఉపాధ్యాయ బృందము మరియు నాన్ టీచింగ్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ రెండో స్థాయి బహుమతి తెచ్చుకున్న విద్యార్థిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులందరూ అన్ని రంగాలలోనూ తమ యొక్క తమ ప్రతిభను చూపించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు తెలియజేశారు



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

## జియోపాలిటిక్స్‌లో కొత్త అధ్యాయం

చైనా వృత్తి నిపుణులకు బిజినెస్ వీసాలు వేగంగా జారీ చేయడానికి నిబంధనలు సడలించిన భారత ప్రభుత్వ నిర్ణయం, రెండు దేశాల మధ్య గత మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలలో ఒక ఆశ్చర్యకర మార్పు. లడఖ్ గల్వాన్ ఘటన తర్వాత సంబంధాలు మరింత ఘర్షణాత్మకంగా మారిన నేపథ్యంలో ఇలాంటి సడలింపులు రావడం ఆర్థిక, దౌత్య, భద్రతా రంగాల్లో విశ్లేషణకు గురవుతోంది. ఈ నిర్ణయం భారత ఆర్థిక వ్యవస్థలో పెరుగుతున్న అవసరాలు, ప్రపంచ వ్యాపార మార్పులు, అలాగే వ్యూహాత్మక ప్రయోజనాలను ప్రతిబింబిస్తోంది. తయారీ రంగంలో చైనా నిపుణుల అవసరం దాదాపు అనివార్యంగా మారింది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్ తయారీ, మొబైల్ ఉత్పత్తి, మెషినరీ ఇన్‌స్టాలేషన్ రంగాల్లో కీలక యంత్రాలు చైనా నిపుణుల సేవలపై ఆధారపడుతున్నాయి. వీసా ఆలస్యాలు అనేక కంపెనీల ప్రాజెక్టులు నిలిపివేయడంతో దేశీయ ఉత్పత్తి చక్రం మందగించింది. ఈ నేపథ్యంలో వీసా ప్రక్రియను నాలుగు వారాల్లో ముగించాలని కేంద్రం ఇచ్చిన సూచన పరిశ్రమలకు పెద్ద ఊరట. దీన్ని భారత ప్రభుత్వం "ఆర్థిక తప్పనిసరి అవసరం"గా చూసి నిర్ణయం తీసుకున్నట్లుగా భావిస్తున్నారు. అయితే భద్రతా వ్యవస్థ దృష్టిలో ఈ నిర్ణయం పూర్తిగా సురక్షితమని చెప్పడం కష్టం. చైనా కంపెనీల కార్యకలాపాలు, డేటా భద్రత, సైబర్ గూఢచర్యం, పారిశ్రామిక సమాచార దోపిడీ వంటి అంశాలపై భారత్ ఎన్నో సార్లు ఆందోళనలు వ్యక్తం చేసింది. అలాంటి దేశానికి వీసా పరిశీలన ప్రమాణాలను సడలించడం ప్రమాద సూచికగా కొందరు విమర్శిస్తున్నారు. అయినప్పటికీ భారత వ్యూహం "వీసా సడలింపు%-%భద్రతా కట్టుదిట్టత" అనే ద్వంద్వ విధానంపైనే కొనసాగుతోంది. ఇటీవల జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో మోదీ%-%జిన్‌పింగ్ భేటీ కూడా ఈ నిర్ణయానికి రాజకీయ నేపథ్యం ఇచ్చింది. సరిహద్దు ఉద్రిక్తతలు తగ్గకపోయినా, సంభాషణలు కొనసాగించాల్సిన అవసరాన్ని ఇరు దేశాలు అంగీకరించాయి. ప్రపంచ వ్యాపార పరిస్థితులు వేగంగా మారుతున్న సమయంలో చైనాతో ఆర్థిక అనుసంధానాన్ని పూర్తిగా తెంచుకోవడం సాధ్యం కాదని భారత్ అర్థం చేసుకుంది. అదే సమయంలో పూర్తిస్థాయి సాన్నిహిత్యం కూడా వ్యూహాత్మకంగా ప్రమాదకరమని కేంద్రం తెలుసుకుంది. ఈ కారణంగా భారత విదేశాంగ విధానం ఇప్పుడు "నియంత్రిత సహకారం" అనే కొత్త దిశలో సాగుతోంది. అంతర్జాతీయ సరఫరా గొలుసుల పునర్వ్యవస్థీకరణలో భారత్‌కు కొత్త అవకాశాలు వస్తున్నాయి. అమెరికా%-%చైనా వాణిజ్య యుద్ధం పెరుగుతుండగా అనేక సంస్థలు ప్రత్యామ్నాయ తయారీ కేంద్రాల కోసం భారత్‌ను పరిశీలిస్తున్నాయి. ఈ అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలంటే చైనా టెక్నీషియన్లకు వీసాలు అవసరం అనే ఆర్థిక వాస్తవాన్ని కేంద్రం అంగీకరించింది. ఈ సడలింపులు భారత తయారీ రంగానికి తక్షణ ఉత్పాదకతను ఇవ్వడమే కాకుండా దీర్ఘకాలికంగా పెట్టుబడులను ఆకర్షించే మౌలిక పునాది కావచ్చు. అయితే ఈ నిర్ణయం భవిష్యత్తులో భారత్%-%చైనా సంబంధాలను ఏ దిశగా నడుపుతుంది అన్నది ఇంకా అనిశ్చితంగానే ఉంది. ఒకవైపు ఆర్థిక అవసరాలు రెండు దేశాలను మళ్లీ చేరువ చేస్తుండగా, మరోవైపు సరిహద్దు సమస్యలు, భద్రతా ఆందోళనలు ఇంకా పరిష్కారం కాలేదు. ఈ రెండు విరుద్ధ కోణాల మధ్య భారత్ తీసుకున్న "మధ్యదారి" ఎంతకాలం నిలుస్తుంది అన్నది రాబోయే సంవత్సరాల్లో స్పష్టమవుతుంది. సహకారం పెరుగుతుందా? లేక విభేదాలు తీవ్రతరమవుతాయా? అన్న ప్రశ్నలు ఇంకా పూర్తిగా పరిష్కారం కాలేదు. ఎట్టకేలకు ఈ నిర్ణయం భారత్ యొక్క ఆర్థిక ధోరణి, వ్యూహాత్మక లెక్కచూపులు, అంతర్జాతీయ మార్పులను ఒకేసారి ప్రతిబింబించే అడుగు. చైనా వీసా సడలింపులు శాంతి సందేశమా? లేక ఆర్థిక అవసరాల నిర్మమ వాస్తవమా? అన్నది కాలమే సమాధానం చెప్పుంది. కానీ ప్రస్తుతం స్పష్టంగా కనిపిస్తున్న విషయం ఒక్కటే భారత్ భవిష్యత్ విదేశాంగ, ఆర్థిక విధానాల్లో "నియంత్రణతో కూడిన సహకారం" ప్రధాన మార్గంగా మారుతోంది.

చైనా వృత్తి నిపుణులకు బిజినెస్ వీసాలు వేగంగా జారీ చేయడానికి నిబంధనలు సడలించిన భారత ప్రభుత్వ నిర్ణయం, రెండు దేశాల మధ్య గత మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలలో ఒక ఆశ్చర్యకర మార్పు. లడఖ్ గల్వాన్ ఘటన తర్వాత సంబంధాలు మరింత ఘర్షణాత్మకంగా మారిన నేపథ్యంలో ఇలాంటి సడలింపులు రావడం ఆర్థిక, దౌత్య, భద్రతా రంగాల్లో విశ్లేషణకు గురవుతోంది. ఈ నిర్ణయం భారత ఆర్థిక వ్యవస్థలో పెరుగుతున్న అవసరాలు, ప్రపంచ వ్యాపార మార్పులు, అలాగే వ్యూహాత్మక ప్రయోజనాలను ప్రతిబింబిస్తోంది. తయారీ రంగంలో చైనా నిపుణుల అవసరం దాదాపు అనివార్యంగా మారింది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్ తయారీ, మొబైల్ ఉత్పత్తి, మెషినరీ ఇన్‌స్టాలేషన్ రంగాల్లో కీలక యంత్రాలు చైనా నిపుణుల సేవలపై ఆధారపడుతున్నాయి. వీసా ఆలస్యాలు అనేక కంపెనీల ప్రాజెక్టులు నిలిపివేయడంతో దేశీయ ఉత్పత్తి చక్రం మందగించింది. ఈ నేపథ్యంలో వీసా ప్రక్రియను నాలుగు వారాల్లో ముగించాలని కేంద్రం ఇచ్చిన సూచన పరిశ్రమలకు పెద్ద ఊరట. దీన్ని భారత ప్రభుత్వం "ఆర్థిక తప్పనిసరి అవసరం"గా చూసి నిర్ణయం తీసుకున్నట్లుగా భావిస్తున్నారు. అయితే భద్రతా వ్యవస్థ దృష్టిలో ఈ నిర్ణయం పూర్తిగా సురక్షితమని చెప్పడం కష్టం. చైనా కంపెనీల కార్యకలాపాలు, డేటా భద్రత, సైబర్ గూఢచర్యం, పారిశ్రామిక సమాచార దోపిడీ వంటి అంశాలపై భారత్ ఎన్నో సార్లు ఆందోళనలు వ్యక్తం చేసింది. అలాంటి దేశానికి వీసా పరిశీలన ప్రమాణాలను సడలించడం ప్రమాద సూచికగా కొందరు విమర్శిస్తున్నారు. అయినప్పటికీ భారత వ్యూహం "వీసా సడలింపు-భద్రతా కట్టుదిట్టత" అనే ద్వంద్వ విధానంపైనే కొనసాగుతోంది. ఇటీవల జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో మోదీ%-%జిన్‌పింగ్ భేటీ కూడా ఈ నిర్ణయానికి రాజకీయ నేపథ్యం ఇచ్చింది. సరిహద్దు ఉద్రిక్తతలు తగ్గకపోయినా, సంభాషణలు కొనసాగించాల్సిన అవసరాన్ని ఇరు దేశాలు అంగీకరించాయి. ప్రపంచ వ్యాపార పరిస్థితులు వేగంగా మారుతున్న సమయంలో సరిహద్దు సమస్యలు, భద్రతా ఆందోళనలు ఇంకా పరిష్కారం కాలేదు. ఈ రెండు విరుద్ధ కోణాల మధ్య భారత్ తీసుకున్న "మధ్యదారి" ఎంతకాలం నిలుస్తుంది అన్నది రాబోయే సంవత్సరాల్లో స్పష్టమవుతుంది. సహకారం పెరుగుతుందా? లేక విభేదాలు తీవ్రతరమవుతాయా? అన్న ప్రశ్నలు ఇంకా పూర్తిగా పరిష్కారం కాలేదు. ఎట్టకేలకు ఈ నిర్ణయం భారత్ యొక్క ఆర్థిక ధోరణి, వ్యూహాత్మక లెక్కచూపులు, అంతర్జాతీయ మార్పులను ఒకేసారి ప్రతిబింబించే అడుగు. చైనా వీసా సడలింపులు శాంతి సందేశమా? లేక ఆర్థిక అవసరాల నిర్మమ వాస్తవమా? అన్నది కాలమే సమాధానం చెప్పుంది.

# డి ఏ వి హై స్కూల్ లో టైక్వాండో బెల్ట్ గ్రేడింగ్ పోటీలు





మనగలం : సున్నిపెంట : ఈరోజు డి ఏ వి హై స్కూల్ టైక్వాండో మార్షల్ ఆర్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ పోటీలను గ్రాండ్ మాస్టర్ జి. శోభన్ బాబు ప్రారంభించగా ముఖ్య అతిథులుగా లెఫ్ట్ పవర్ హౌస్ ఎస్సీ సివిల్ రవీంద్ర కుమార్ ఏడిఇ రవికుమార్ ఏడిఇ అత్తర్ బేగం ప్రిన్సిపాల్ ప్రసాద్ పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు పని విధమైన కలర్ బెల్టులను ప్రధానం చేశారు. ఆత్మ రక్షణకు శరీర దారుణ్యానికి మానసిక ఉల్లాసానికి టైక్వాండో లాంటి మాషలాట్స్ ఎంతో ఉపయోగపడు తుందని ముఖ్య అతిథులు తెలిపారు. టైక్వాండో అభ్యసించడం ద్వారా ఏకాగ్రత మనల్ని మనము రక్షించుకో వడానికి సెల్ఫ్ డిఫెన్స్ గా ఉపయోగపడుతుందని అతిథులు సూచించారు. గెలుపొందిన క్రీడాకారులకు వేసవికాలంలో జరగబోయే జిల్లాస్థాయి టైక్వాండో పోటీలకు వాళ్లను సిద్ధపరుస్తున్నట్టు ఇన్స్ట్రక్టర్ గంగుమాల సుభాష్ తెలిపారు. ఈ పోటీలో 50 మంది క్రీడాకారులు 35 మంది చక్కటి ప్రతిభను ఉత్తీర్ణత సాధించినట్టుగా గ్రాండ్ మాస్టర్ శోభన్ బాబు తెలిపారు.

# 16న స్వాతి వేడుకలు


మనగళం, బనగానపల్లె : బనగానపల్లె పట్టణ శివారు రవలకొండ మీద వెలసిన చెంచులక్ష్మి సమేత పావన నరసింహ స్వామి దేవస్థానంలో ఈ నెల 16 తేదీ మంగళవారం స్వాతి వేడుకలు జరుగునని దేవస్థానం వ్యవస్థాపక, అధ్యక్షులు, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, నిర్మాణ కర్త, ధర్మకర్త, విశ్వహిందూ పరిషత్ ప్రచారకులు, ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి తెలిపారు. స్వాతి రోజు ఉదయమే తులసి దళాలతో అర్చనలు అభిషేకాలు ప్రత్యేక పూజలు జరుగునన్నారు. స్వయంభూ విగ్నేశ్వర శివ లింగం, కృష్ణుడు, నాగులు మొదలు విగ్రహాలకు పూజలు జరుగునని ఆయన తెలియజేశారు. ఈ దేవస్థానం నందు చందాలు లేవు, దక్షిణ లేకుండా దేవాలయము జరుగుతూ ఉందని ఆయన తెలియజేశారు.

## అన్నప్రసాద వితరణ పథకానికి బారి విరాళం



మనగళం శ్రీశైలం : శ్రీ ఎన్. సాయిరామ్, గుంటూరు వారు ఈ రోజు (11.12.2025)న అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,00,116 /- లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాదుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే కోట్ల





మన గళండోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈరోజు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన మొత్తం రూ. 13,05,642 ( పదమూడు లక్షల అయిదు వేల ఆరు వందల నలభై రెండు రూపాయలు) విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గారు పాల్గొని, లబ్ధిదారులకు స్వయంగా చెక్కులను అందజేశారు. ఈ నిధులు ముఖ్యంగా ఆరోగ్య సంబంధిత చికిత్సల కోసం మంజూరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సాయం అందించడం ప్రభుత్వ బాధ్యత. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఊరట కలిగించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోంది అని ,ప్రతీ అర్హులైన పౌరుడు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందేలా మా కృషి కొనసాగుతుంది. ప్రజల సౌఖ్యం, ఆరోగ్యం, అభివృద్ధి మా ప్రాధాన్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





మనగళం, కల్లూరు : కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామంలో సీసీ రోడ్లు, "ప్రాథమిక ఆరోగ్య" కేంద్రం లో "నూతన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్" భవనాన్ని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమం లో తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపిడిఓ నాగ శేషాచల రెడ్డి,మండల అధికారులు ఆర్ అండ్ బి డీఈ రఘురామ్ రెడ్డి, పీఆర్ డీఈ నాగిరెడ్డి, వైద్యశాఖ అధికారులు,జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చింతా సురేష్ బాబు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు రామాంజనేయులు,మంజునాథ్, ఉప్పర రామ గిడ్డయ్య ,సింగిల్ విండో ప్రెసిడెంట్ లు ఉలిందకొండ ఈవీ రమణ, పర్ల శేఖర్, మండల నాయకులు మాదేశ్, పల్లె ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వాకటి మాధవి, తడకనపల్లి సర్పంచ్ సహారాబి, ఉలిందకొండ గ్రామ సర్పంచ్ సుంకులమ్మ,నాయకులు కరీం,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కోట్ల






మన గళండోన్ మండలంలోని ఉడుములపాడు గ్రామ సచివాలయాన్ని డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు.సచివాలయంలో ప్రజలకు అందుతున్న సేవలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకుని, రికార్డులను పరిశీలించిన ఎమ్మెల్యే అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు ,సేవల నాణ్యతను మెరుగుపరచాల్సిన అంశాలపై సూచనలు ఇచ్చారు. ప్రజలు సకాలంలో, పారదర్శక సేవలు అందుకునేలా అధికారులు కట్టుబడి ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.


# అక్రమ ఇసుక నిల్వ లపై ఆగ్రహం ఎమ్మెల్యే కోట్ల





మన గళండోన్ మండలంలోని యు.కొత్తపల్లి గ్రామ సచివాలయాన్ని డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఈరోజు శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు.సచివాలయం పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక విషయం ఆయన దృష్టికి రావడంతో, ఎమ్మెల్యే సచివాలయం సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమాలను వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.తరువాత ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతపై అధికారులు అందించిన వివరాలను సమీక్షించిన ఎమ్మెల్యే , సచివాలయంలోని వివిధ రికార్డులను పరిశీలించి పలు అంశాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు.సేవల నాణ్యతను మెరుగుపరచడం, ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం, పారదర్శక విధానాలను పాటించడం వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు.ప్రజలు సకాలంలో, నాణ్యమైన, పారదర్శక సేవలు అందుకునేలా సిబ్బంది మరియు అధికారులు కట్టుబడి పనిచేయాలని ఎమ్మెల్యే గారు ఆదేశించారు.

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి ఊయలసేవ





మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు ( 12.12.2025) సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

# సాంస్కృతిక కార్యక్రమాలు




మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (12.12.2025) శ్రీ యం. బాల సుందరం భాగవతార్, తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా వారిచే ‘ విరాటపర్వం’ హరికథగానం చేయబడుతోంది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ హరికథాగానం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి తబల సహకారాన్ని శ్రీ ఎస్. ముత్యాలు, కీబోర్డు సహకారాన్ని శ్రీ మల్లేశ్వరరావు అందిస్తున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# దుర్గాంబిక నాట్యవేద నిలయం, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన







మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (11.12.2025) దుర్గాంబిక నాట్యవేద నిలయం, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈసంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, నమశ్శివాయతే, శివలీలలు, పార్వతీకల్యాణం, భో...శంభోతదితర గీతాలకు ప్రశాంత్ కుమార్, రాధ, దీపిక తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయ బడుతున్నాయి. శ్రీ స్వామి అమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## యూపీ-ఐ మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు




హైదరాబాద్ , డిసెంబర్ 12 , మనగళం : యూపీ-ఐను వాడే వారి సంఖ్య దేశంలో రోజురోజుకీ పెరుగుతోంది. లావాదేవీలు వేగంగా పూర్తికావడమే దీని ప్రధాన ఆకర్షణ. కానీ ఇదే వేగం మోసగాళ్లకు కూడా ఆయుధంగా మారుతోంది. ఒక చిన్న అజాగ్రత్తతోనే మీ ఖాతా క్షణాల్లో ఖాళీ కావొచ్చు. అందుకే కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని టెక్ నిపుణులు సూచిస్తున్నారు. యూపీ-ఐ వాడేటప్పుడు పెద్ద మొత్తం ఉండే ఖాతాను నేరుగా దీనికి అనుసంధానం చేయకూడదు. వేరు ఖాతా ఏర్పాటు చేసి అందులో తక్కువ మొత్తమే ఉంచాలి. పలువురు బ్యాంకులు యాప్‌లో లావాదేవీ పరిమితి నిర్ణయించే సదుపాయం ఇస్తున్నాయి. దీన్ని సెట్ చేస్తే అనుకోని మోసం జరిగినా నష్టం తగ్గుతుంది. డబ్బు పంపే ముందు పేరును రెండుసార్లు తనిఖీ చేయాలి. స్కాన్ చేసిన గుర్తుపై చూపే సందేశాన్ని కూడా జాగ్రత్తగా చదవాలి. మోసగాళ్లు సాధారణంగా త్వరగా చెల్లించమని ఒత్తిడి చేస్తారు. అలాంటి సందేశాలు వస్తే వెంటనే నమ్మకూడదు. ఇంట్లో వారందరికీ, ముఖ్యంగా వయోజనులకు ఈ జాగ్రత్తలు తప్పనిసరిగా చెప్పాలి. వారు డిజిటల్ మోసాలకు సులభంగా గురయ్యే అవకాశం ఉంది. వారి ఖాతాల్లో తక్కువ లావాదేవీ పరిమితులు పెట్టాలి. ధృవీకరణ లేకుండా ఎలాంటి చెల్లింపులు చేయొద్దని వారికి స్పష్టంగా చెప్పాలి. ఉపయోగంలో లేని బ్యాంకింగ్ ఎంపికలను యాప్‌లోనే నిలిపివేయాలి. విశ్వసనీయులకైనా యూపీ-ఐ రహస్య సంఖ్య ఇవ్వకూడదు. ఫోన్‌ను మరమ్మతుల కోసం బయటికి ఇచ్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. రహస్య సంఖ్య బయటపడితే ఖాతా కొద్ది క్షణాల్లో ఖాళీ అయిపోవచ్చు. ఏదైనా యాప్ లేదా వెబ్‌సైట్‌లో రహస్య సంఖ్య నమోదు చేసే సమయంలో చుట్టుపక్కల వారు చూడకుండా జాగ్రత్తపడాలి. అనుమానాస్పద లింకులపై నొక్కితే దుష్ట సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాల్ అయ్యి మీ ఆర్థిక వివరాలన్నీ బయటకు పోవచ్చు. కాబట్టి లింకులు తెరవడానికి ముందుగా వాటి మూలాన్ని తప్పక గుర్తించాలి. యూపీ-ఐ వాడకం ఎంత సులభమో, భద్రత విషయంలో అంతే జాగ్రత్త అవసరం అని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# గోసంరక్షణ పథకానికి విరాళం




మనగళం శ్రీశైలం : శ్రీ ఎన్. కృష్ణంరాజు, భీమవరం వారు ఈ రోజు ( 11.12.2025) గోసంరక్షణ పథకానికి విరాళం రూ. 1,01,116 /-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాదుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## ‘మెగా ఎలక్ట్రానిక్స్ డేస్’ సేల్ ప్రారంభం

హైదరాబాద్ ., డిసెంబర్ 12 , మన గళం : అత్యాధునిక పరికరాలను తక్కువ ధరకే కొనాలనుకునే వినియోగదారులకు అమెజాన్ మంచి అవకాశాన్ని అందించింది. ప్రతి సంవత్సరం లానే ఈసారి కూడా అమెజాన్ ‘మెగా ఎలక్ట్రానిక్స్ డేస్’ పేరిట ప్రత్యేక అమ్మకాలను ప్రారంభించింది. ఈ సేల్ డిసెంబర్ 18 వరకు కొనసాగనుంది.

ఈ ప్రత్యేక అమ్మకాలలో ల్యాప్‌టాప్‌లు, పలక పరికరాలు, మేధో గడియారాలు, చెవిపోగులు వంటి అనేక పరికరాలపై భారీ తగ్గింపులు ప్రకటించారు. డెల్, సోనీ, శాంసంగ్, హెచ్‌పీ, ఏసర్, లెనోవో, అసుస్ వంటి ప్రముఖ తయారీ సంస్థల ఉత్పత్తులపై డెబ్బై ఐదు శాతం వరకు ధర తగ్గింపులు లభిస్తున్నాయి.

ఇందులో భాగంగా హెచ్‌పీ 15 ల్యాప్‌టాప్ తక్కువ ధరగా ముప్పై వేల రూపాయల నుంచి అందుబాటులో ఉంది. అదనంగా పలు బ్యాంకుల క్రెడిట్ కార్డులు ఉపయోగించే వినియోగదారులకు తక్షణ అదనపు తగ్గింపులు కూడా అందిస్తున్నారు.

ఎలక్ట్రానిక్ పరికరాలు కొనాలనుకునేవారికి ఇది మంచి అవకాశం కావడంతో, సేల్ ప్రారంభమైన కొద్ది గంటల్లోనే అనేక ఉత్పత్తులకు మంచి స్పందన లభించినట్లు సమాచారం.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి




మన గళం కోడుమూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు కోడుమూరు నియోజక వర్గం ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి తన నివాసం నందు నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో నియోజకవర్గం నలుమూలల నుంచి విచ్చేసిన వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన సమస్యలపై ఎమ్మెల్యే ప్రత్యక్షంగా అర్జీలు స్వీకరించారు. అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్‌లోనే మాట్లాడి కొన్ని సమస్యలకు తక్షణ పరిష్కారం అందించారు.మరికొన్ని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## వాట్సాప్‌లో మరో రెండు కొత్త సదుపాయాలు

హైదరాబాద్ ., డిసెంబర్ 12 , మన గళం : ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది రోజూ ఉపయోగించే సందేశ యాప్ వాట్సాప్, వినియోగదారుల సౌకర్యార్థం మరిన్ని కొత్త సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ముఖ్యంగా కాల్‌లు అందుకోలేని పరిస్థితుల్లో ఉండే వారికి వీటి ద్వారా మరింత అనుకూలంగా సంభాషణ కొనసాగించే అవకాశం లభిస్తోంది. వాట్సాప్ తాజా అప్‌డేట్ ప్రకారం, కాల్‌ను ఎత్తకపోతే వెంటనే ఒక స్పర్శతోనే గొంతు సందేశం పంపడం, అలాగే చిత్ర కదనం సందేశం పంపడం సాధ్యమవుతోంది. గొంతు కాల్‌కు గొంతు సందేశం, చిత్ర కదనం కాల్‌కు చిత్ర కదనం సందేశం పంపే వీలు ఇచ్చే ఈ సదుపాయాన్ని ముందు 'వాయిస్ మెయిల్' అనే పేరుతో పరీక్షించగా, ఇప్పుడు పూర్తిస్థాయి రూపంలో అందుబాటులోకి తెచ్చారు. అదనంగా, చిత్రాల నిర్మాణంలో కొత్తతనం కోరుకునే వినియోగదారుల కోసం కూడా వాట్సాప్ ప్రత్యేక సదుపాయాన్ని అందించింది. ఫ్లక్స్, మధ్య ప్రయాణం వంటి సృజనాత్మక శైలుల ఆధారంగా విభిన్న రూపాల చిత్రాలను సృష్టించుకునే అవకాశం కల్పిస్తోంది. ఈ సాంకేతికతలను కలిపి వినియోగదారులు తమకు నచ్చినరీతిలో కొత్త తరహా చిత్రాలను రూపొందించుకోవచ్చు.తాజామార్పులు అందుబాటులోకి రావడంతో వాట్సాప్ వినియోగదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## 2.5 లక్షల చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి





మన గళం కోడుమూరు: జలాశయం పరిసర ప్రాంతాల్లో చేపల ఉత్పత్తి పెంపు, మత్స్యకారుల ఆదాయాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని మత్స్యకార శాఖ ఆధ్వర్యంలో ఈరోజు కర్నూలు మండలం సుంకేసుల గ్రామంలో లిచేప పిల్లల విడుదల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గారు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన కోడుమూరు ఎమ్మెల్యే శ్రీ బొగ్గుల దస్తగిరి గారికి జిల్లా మత్స్యశాఖ అధికారులు,స్థానిక టీడీపి నాయకులు, మత్స్యకార సోదరులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ "ప్రభుత్వం చేపట్టిన మత్స్య సంపద అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగా జలాశయాలలో చేపల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుంది. చేప పిల్లల వదిలింపు ద్వారా చేపల పెరుగుదల వేగవంతం అవుతుంది. దీంతో మత్స్యకారులకు ఆర్థిక లాభాలు పెరుగుతాయి," అన్నారు. ప్రజల సంక్షేమమే తమ ప్రాథమిక లక్ష్యమని, మత్స్యకారుల జీవనోపాధి బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మత్స్యకార సోదరులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. అలాగే, చేప పిల్లల సంరక్షణ, జలాశయంలో చేపలకు కన్సర్వేషన్ చర్యలు, వనరుల నిర్వహణ వంటి అంశాలపై మత్స్యకారులకు అవగాహన కల్పించారు. చేపల పెరుగుదలకు అనుకూలమైన పరిస్థితులను సృష్టించేందుకు శాఖ పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మత్స్యకారులు, గ్రామస్తులు, కూటమి ప్రభుత్వం చేపల పెంపకానికి ఇంత ప్రాధాన్యం ఇచ్చి చేప పిల్లలను విస్తృతంగా వదిలించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం వల్ల సుంకేసుల ప్రాంతం మొత్తం చేపల ఉత్పత్తిలో భారీ వృద్ధి నమోదు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చివరగా, స్థానిక మత్స్యకార శాఖ అధికారులు,డైరెక్టర్లు,కూటమి నాయకులు,సమక్షంలో చేప పిల్లల వదిలింపు కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు, గ్రామ సర్పంచ్ గారు, డైరెక్టర్లు,కూటమి నాయకులు, కార్యకర్తలు, మత్స్యకారులు,మహిళలు.పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## మెక్సికో టారిఫ్‌లతో ఇండియాకు భారీ నష్టం



హైదరాబాద్ ., డిసెంబర్ 12 , మన గళం : అంతర్జాతీయ వాణిజ్య రంగంలో కొత్త టారిఫ్ యుద్ధానికి నాంది పలికేలా మెక్సికో తీసుకున్న తాజా నిర్ణయం భారత్‌పై తీవ్రమైన ప్రభావం చూపనుంది. 2026 జనవరి నుంచి భారత్, చైనా తదితర ఆసియా దేశాల దిగుమతులపై గరిష్టంగా 50 శాతం వరకు సుంకాలు పెంచే బిల్లుకు మెక్సికో సెనేట్ ఆమోదం తెలిపింది. మెక్సికోతో వాణిజ్య ఒప్పందం లేని దేశాల నుండి వచ్చే 1,400కు పైగా ఉత్పత్తులపై ఈ పెంపు వర్తించనుంది.

మెక్సికో ప్రభుత్వం ప్రకారం, తమ దేశీయ పరిశ్రమలు, ఉద్యోగాలు, తయారీ రంగాన్ని రక్షించడమే ఈ నిర్ణయానికి కారణమని పేర్కొంది. అధ్యక్షురాలు క్లాడియా షైన్‌బామ్, సెనేట్ ఎకానమీ కమిటీ చైర్మన్ ఎమ్మాన్యుయెల్ రేయెస్ వ్యాఖ్యల్లో ఇదే స్పష్టమైంది. ఇండియాకు దీనివల్ల కలిగే నష్టం గణనీయమే. ముఖ్యంగా ఆటోమొబైల్ రంగానికి ఇది భీకర దెబ్బ. సౌతాఫ్రికా, సౌదీ అరేబియా తర్వాత భారత కార్లకు మూడవ అతిపెద్ద ఎగుమతి మార్కెట్ మెక్సికోనే. ఇప్పటికే 20%గా ఉన్న పర్సనల్ వాహనాల దిగుమతి సుంకాన్ని 50%కు పెంచడం వల్ల ఫోక్స్‌వ్యాగన్, హ్యుందాయ్, మారుతి సుజుకి, నిస్సాన్ వంటి భారత ఎగుమతిదారులు భారీగా నష్టపోయే అవకాశం ఉంది.

దుస్తులు, స్టీల్, ప్లాస్టిక్, కెమికల్ ఉత్పత్తులు, ఫర్నిచర్, టెక్స్‌టైల్స్, బొమ్మలు, ఫుట్‌వేర్, ఎలక్ట్రానిక్స్, గాజు, లెదర్ వస్తువులు, గృహోపకరణాలు, పేపర్ ఉత్పత్తులుఅన్నీ టారిఫ్ పెంపు జాబితాలోకి చేరాయి. చాలా ఉత్పత్తులపై సుంకం 35% వరకు పెరుగనుంది. ఈ చర్య భారత ఎగుమతుల పోటీ సామర్థ్యాన్ని తగ్గించడమే కాకుండా, ఉన్న వాణిజ్య సమతుల్యంపై కూడా ప్రభావం చూపుతుంది. దీనిపై సమాధానమరుగైన స్థితి నెలకొనగా, ఈ మార్పులను తగ్గించేందుకు మెక్సికో ప్రభుత్వంతో మాట్లాడాలని భారత పరిశ్రమ వర్గాలు వాణిజ్య మంత్రిత్వ శాఖను అభ్యర్థించాయి. మెక్సికో టారిఫ్‌ల పెంపు ప్రపంచ మార్కెట్‌లో ధరల పట్ల సున్నితంగా స్పందించే భారత తయారీ రంగాలకు భారీ సవాలుగా మారింది.

## వరుసగా రెండోరోజు లాభాల్లో ముగిసిన మార్కెట్లు

ముంబయి , డిసెంబర్ 12 , మన గళం : దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం వరుసగా రెండో సెషన్‌లోనూ లాభాలతోనే ట్రేడింగ్‌ను ముగించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాలు, ముఖ్యంగా మెటల్ రంగంలో కొనుగోళ్లు పెరగడం సూచీలను బలపరిచాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని నరేంద్ర మోదీ మధ్య జరిగిన చర్చలు భారత్%-%అమెరికా వాణిజ్య చర్చలకు అనుకూలంగా మారడంతో పెట్టుబడిదారుల్లో నమ్మకం మరింత పెరిగింది.

సెన్సెక్స్ 85,051.03 పాయింట్ల వద్ద ప్రారంభమై కొన్ని సందర్భాల్లో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా చివరకు పటిష్టంగా ముగిసింది. ఇంట్రాడేలో 84,956.74 కనిష్టాన్ని తాకిన సూచీ, 85,320.82 గరిష్టాన్ని చేరి, చివరకు 449.52 పాయింట్లు లాభపడి 85,267.66 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా అదే ధోరణిని అనుసరించి 148.40 పాయింట్లు పెరిగి 26,046.95 వద్ద ముగిసింది.

మెటల్ రంగం ఈరోజు స్టార్‌గా నిలిచింది. టాటా స్టీల్, ఎటర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్అండ్‌టీ, మారుతి సుజుకి, అదానీ పోర్ట్స్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ వంటి కీలక కంపెనీలు బలమైన లాభాలను నమోదు చేశాయి. మరోవైపు రేమాండ్స్ లైఫ్, డీసీఎం శ్రీరామ్, కెఫిన్ టెక్, హెచ్‌యూఎల్, సన్ ఫార్మా, ఏషియన్ పెయింట్స్, పవర్ గ్రిడ్, ఐటీసీ అమ్మకాల ఒత్తిడితో వెనుకబడ్డాయి.

రంగాల వారీగా చూస్తే నిఫ్టీ మెటల్ సూచీ 2.63 శాతం బలమైన పెరుగుదల చూపింది. రియాల్టీ, వినియోగ వస్తువులు, చమురు%-%వాయువు రంగాలు కూడా మంచి లాభాలను నమోదు చేశాయి. ఎఫ్ఎంసీజీ, మీడియా రంగాలు మాత్రం దిగువకు జారాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలూ పాజిటివ్‌గానే ముగిశాయి.



ఇదిలాఉంటే, దేశవ్యాప్తంగా వెండి ధరలు చరిత్రలోనే తొలిసారిగా కిలోకు రూ. 2 లక్షల మార్కును దాటాయి. గ్లోబల్ మార్కెట్లలో వెండి ధరలు ఈ ఏడాదిలోనే దాదాపు 130 శాతం పెరగడం గమనార్హం. బులియన్ మార్కెట్‌లో వచ్చిన ఈ కదలికలు పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

వాణిజ్య చర్చలు, అంతర్జాతీయ మార్కెట్ల పనితీరు, మెటల్ ధరల దిశను బట్టి వచ్చే వారం మార్కెట్లలో మరింత చురుకుదనం కనిపించే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## కూతురు ఈషా కోసం మెగా పబ్లిక్ చేరికకు అంబానీ సిద్ధం


ముంబై ,డిసెంబర్ 12 , మన గళం : భారత వ్యాపార రంగంలో ముందంజలో నిలిచే విస్తార సంస్థల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రత్యేక స్థానం కలిగి ఉంది. ఈ సంస్థలో కీలక విభాగంగా ఎదుగుతున్న రిటైల్ శాఖ ఇప్పుడు అంబానీ కుటుంబంలో కొత్త తరానికి అప్పగించబడి వేగంగా విస్తరిస్తోంది. ప్రస్తుతం ఈ విభాగాన్ని ఈషా అంబానీ నడిపిస్తూ, భవిష్యత్తు ప్రణాళికలను మరింత బలోపేతం చేస్తోంది. ఈ క్రమంలో రిటైల్ శాఖను ప్రజాస్వామ్యరంగంలోకి తీసుకువచ్చే మహా యోచనతో ముందుకు సాగుతోంది రిలయన్స్.

2028 నాటికి రిటైల్ విభాగాన్ని పబ్లిక్‌గా మార్చాలన్న లక్ష్యంతో సంస్థ అంతర్గతంగా పలు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మార్కెట్‌లో అత్యధిక విలువను పొందేలా వ్యూహాత్మక చర్యలు చేపట్టాలని అంబానీ సంకల్పించారు. ఈ లక్ష్యం నెరవేరేందుకు ఈషా అంబానీ బృందం కీలక నిర్ణయాలతో ముందుకు సాగుతోంది.

దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం రెండువేల కొత్త కేంద్రాలను ఏర్పాటు చేయాలన్న నిర్ణయం తీసుకుంది సంస్థ. ఇప్పటివరకు వేగంగా విస్తరించిన అనుభవంతో పాటు మూతపడిన కేంద్రాల పరిస్థితిని గుర్తుచేసుకుని, ఇకపై లాభదాయకతను ప్రధానంగా తీసుకుని, నియంత్రిత వేగంతో విస్తరణ జరగనుంది. రిటైల్ విభాగం అప్పులను తగ్గించడం కూడా ప్రాధాన్యతగా తీసుకుంది. గత సంవత్సరంలో ఉన్న భారీ రుణభారం గణనీయంగా తగ్గించబడింది. ప్రధానంగా సంస్థ తల్లియొక్క అప్పు ఆధారాన్ని తగ్గించే దిశగా చర్యలు సాగిస్తున్నాయి.

అదనంగా, వేగవంతమైన సరుకు పంపిణీ వ్యవస్థలో రిటైల్ విభాగం అత్యంత వేగంగా ఎదుగుతోంది. ప్రతిరోజూ లక్షలాది తక్షణ ఆర్డర్‌లను పూర్తి చేస్తూ, వాటిలో ఎక్కువ శాతం ఆర్డర్‌లు అరగంటలోపే వినియోగదారుల చేతికి చేరేలా వ్యవస్థను బలోపేతం చేస్తున్నారు. పెద్ద పట్టణాల్లో ఉన్న గ్రోసరీ కేంద్రాలను వేగవంత సేవల నిలయాలుగా మార్చే ప్రక్రియ కొనసాగుతోంది.

మొత్తంగా రిలయన్స్ రిటైల్‌ను భవిష్యత్తులో దేశవ్యాప్తంగా



ప్రజాస్వామ్యరంగంలో నిలబెట్టే ప్రణాళికతో ఈషా అంబానీ ముందుకు సాగుతుండగా, అంబానీ కుటుంబం తదుపరి తరానికి ఇది కీలక ఆర్థిక మలుపు అవుతుందనే అభిప్రాయం వ్యాపార వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# పార్లమెంటరీ వ్యవహారాల మంత్రితో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్





మనగళం, ప్రత్యేక ప్రతినిధి : నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఢిల్లీలోని తన నివాసంలో శుక్రవారం ఉదయం బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు, యూనియన్ రాష్ట్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర టీడీపీ, ఇతర పార్టీల పార్లమెంట్ సభ్యులు పి.సి. గడ్డిగౌడర్, విశ్వేశ్వర హెగ్డే కాగేరి, ఆదిత్య ప్రసాద్, ఉజ్జ్వల్ దేవరావ్ నికమ్, దార్జీ షేరింగ్ లెప్చా, వినోద్‌భాయ్ చావ్డాలతో కలిసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి బ్రేక్‌ఫాస్ట్ ఇంటరాక్షన్ నిర్వహించారు. కేంద్ర మంత్రులు, సహచర పార్లమెంట్ సభ్యులతో నా ఆహ్వానం మేరకు నా ఇంట్లో బ్రేక్ ఫాస్ట్ ఇంటరాక్షన్ నిర్వహించే అవకాశం రావడం నా భాగ్యంగా భావిస్తున్నానని, నా ఆహ్వానం స్వీకరించి విచ్చేసిన కేంద్ర మంత్రులు, తోటి పార్లమెంట్ సభ్యులకు, ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

## అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గత ప్రభుత్వంలో 45 రోజులు సమ్మె చేసిన సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ కర్నూలు కలెక్టరేట్, సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి వెంకటమ్మ, ఏఐటీయూసీ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ రాష్ట్ర నాయకులు నిర్మల, జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి లలిత, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునియప్ప, సీఐటీయూ జిల్లా కార్యదర్శి అంజిబాబు మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీలు సమ్మెకు దిగితే ప్రతి టెంట్ దగ్గరకు వచ్చి మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీ న్యాయమైన కోరికలన్నీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం 17 నెలలు గడిచిన పట్టించుకోకపోవడంతో సమ్మె చేపట్టాల్సి వచ్చిందన్నారు. కుటమి ప్రభుత్వం కొన్ని హామీలు నెరవేర్చినప్పటికీ ప్రధానంగా జీతం పెంచడంలో, యాప్ లన్ని తొలగించి ఒక యాప్ పెట్టడంలో, సుప్రీంకోర్టు డైరెక్షన్ని ఫాలో అవ్వడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కనీస వేతనం 26 వేలకు పెంచాలని, అంగన్వాడీల పైన రాజకీయ వేధింపులు తగ్గించాలని, కర్నూలు జిల్లాలో ఉద్దేశపూర్వకంగా తొలగించిన ఇద్దరు అంగన్వాడీలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. చిన్నచిన్న తప్పులకే టర్మినేషన్ చేయటాన్ని వెనక్కు తీసుకోవాలని, విధుల నుండి తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు బాలధర్గమ్మ, ఓల్డ్ సిటీ కార్యదర్శి విజయ్, న్యూ సిటీ అధ్యక్షులు వై నగేష్, నగర ఉపాధ్యక్షులు రఫీ, నాయకులు మోహన్ రవిచంద్ర గోపాల్, సీఐటీయూ నగర కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు అంజి రమీజాబీ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడారంగం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

– రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్





మనగళం, కర్నూలు సిటీ : కర్నూల్ నగరంలో క్రీడారంగం అభివృద్ధికి తన వంతు సంపూర్ణ సహకారం నిరంతరం ఉంటుందని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ చెప్పారు. నగరంలోని కర్నూలు క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన భూషణరావు స్మారక బాస్కెట్ బాల్ ఇన్విటేషన్ టోర్నమెంటును రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఎస్పీ రెండవ బెటాలియన్ డిఎస్పి మహబూబ్ బాషా ,జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతి రావు ,సందీప్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ క్రీడా రంగానికి భూషణ్ రావు చేసిన సేవలను గుర్తు చేస్తూ ఆయన జ్ఞాపకార్థం బాస్కెట్బాల్ టోర్నమెంట్ను నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా కర్నూలు స్పోర్ట్స్ అథారిటీ స్టేడియం అభివృద్ధికి చర్యలు తీసుకున్నానని, కర్నూల్ నగరంలో క్రీడలను ప్రోత్సహించామని చెప్పారు. అవుట్ డోర్ స్టేడియంలో ఇండోర్ స్టేడియం నిర్మాణంతోపాటు తాండ్రపాడు, ఏపీఎస్పీ బెటాలియన్ తదితర ప్రాంతాల్లో స్టేడియంలను నిర్మించామని గుర్తు చేశారు. గతంలో ఏ పదవి లేని సమయంలో కూడా స్పోర్ట్స్ అథారిటీ మైదానం ఆక్రమణకు గురికాకుండా ప్రహరీ నిర్మించి స్థలాన్ని కాపాడగలిగామని తెలియజేశారు. స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో క్రీడాకారులకు మంచినీటి సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గత ప్రభుత్వాలయంలో క్రీడా రంగాన్ని వ్యాపార సంస్థగా మార్చారని, దీనివల్ల క్రీడారంగం అభివృద్ధికి ఆటంకం కలిగిందని వివరించారు. క్రీడలు, సాంస్కృతిక రంగ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సముఖంగా ఉన్నారని, ఆయన సహకారంతో కర్నూలు స్టేడియం ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. అలాగే రాష్ట్ర ఫుట్ బాల్ సంఘం అధ్యక్షుడిగా, రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడిగా ఎంతో మందికి ఉద్యోగాలు ఇప్పించగలిగామని వివరించారు. బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షులుగా ఉన్న సమయంలో అంతర్జాతీయ స్థాయి టోర్నమెంట్లు నిర్వహించామని చెప్పారు. విద్యార్థులు పోటీ తక్కువగా ఉన్న క్రీడలను ఎంచుకొని కష్టపడి సాధన చేసి ఆ క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రతి మండల కేంద్రంలో స్పోర్ట్స్ హాస్టల్ నిర్మిస్తే క్రీడారంగం మరింత అభివృద్ధి చెందుతుందని, మన దేశం ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానానికి చేరుతుందని చెప్పారు. విద్యార్థులు క్రీడల్లో సాధన తో పాటు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఆయా క్రీడల్లో మరింత రాణించేందుకు అవకాశం ఉంటుందని, ఆరోగ్యంగా ఉండవచ్చని వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ క్రీడాకారులు చెడు అలవాట్లకు గురికాకుండా మంచి అలవాటులతో క్రమశిక్షణతో క్రీడల్లో రాణించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి జీవితం ఎంతో ముఖ్యమైనదని, ఈ విషయాన్ని గుర్తించి ముందుకు సాగాలని టీజీ వెంకటేష్ సూచించారు.

## టీ20ల్లో నితీశ్ రెడ్డి హ్యాట్రిక్...



పుణె , డిసెంబర్ 12 , మనగళం, : దేశవాళీ టీ20 క్రికెట్‌లో ఆంధ్ర ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి అద్భుత ప్రదర్శన కనబర్చినా, జట్టుకు మాత్రం విజయం దక్కలేదు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ మ్యాచ్‌లో మధ్యప్రదేశ్‌పై నితీశ్ వరుసగా మూడు బంతుల్లో మూడు వికెట్లు తీశాడు. కానీ అతని ధాటిని ఎంపీ జట్టు తట్టుకొని గెలుపు సాధించింది. పుణెలోని డీవై పాటిల్ అకాడమీలో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆంధ్ర 112 పరుగులకే ఆగిపోయింది. శివం శుక్లా, త్రిపేశ్ సింగ్ బౌలింగ్ ఎదుట ఆంధ్ర టాప్ ఆర్డర్ నిలవలేకపోయింది. నితీశ్ 25 బంతుల్లో 27 పరుగులతో కొంత ప్రతిఘటన చూపినా పెద్ద స్కోరు రాలేదు. తరువాత ఛేదనలో నితీశ్ ఉగ్రరూపం దాల్చాడు. మూడో ఓవర్లో నాలుగో, ఐదో, ఆరో బంతులకు వరుస వికెట్లు తీసి ఆంధ్రను మ్యాచ్‌లోకి తీసుకొచ్చాడు. గవిల్, హర్‌ప్రీత్, పాటిదార్‌ల వికెట్లు అతని ఖాతాలో చేరాయి. దీంతో 14 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన ఎంపీ భారీ ఒత్తిడిలో పడింది. అయితే తర్వాత బాథమ్, రిషభ్ చౌహాన్ కీలక భాగస్వామ్యం ఎంపీకి ఊరట తెచ్చింది. ఇద్దరూ కలిసి 73 పరుగులు జోడించి జట్టును గెలుపు దిశగా నడిపించారు. ఆంధ్ర బౌలర్ల కృషి చివర్లో ఫలించకపోవడంతో ఆ జట్టుకు ఓటమి తప్పలేదు. నితీశ్ హ్యాట్రిక్, ఆల్‌రౌండ్ ప్రదర్శన మ్యాచ్ ప్రధాన ఆకర్షణగా నిలిచినా, విజయం మాత్రం మధ్యప్రదేశ్‌దే అయ్యింది.

# రిటైర్‌మెంట్‌ను వెనక్కి తీసుకున్న వినేశ్ ఫొగాట్

న్యూఢిల్లీ ,డిసెంబర్ 12 , మనగళం, :

ప్రముఖ భారత రెజ్లర్ వినేశ్ ఫొగాట్ మరోసారి కీలక నిర్ణయంతో క్రీడాభిమానుల్లో చర్చనీయాంశంగా మారారు. కొద్ది రోజుల క్రితం పారిస్ ఒలింపిక్స్‌లో జరిగిన వివాదం తర్వాత రిటైర్‌మెంట్ ప్రకటించిన వినేశ్, ఇప్పుడు ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. పారిస్ ఒలింపిక్స్ ఫైనల్‌కి అర్హత సాధించిన ఆమె, కేవలం 100 గ్రాముల బరువు ఎక్కువగా ఉండటమే కారణంగా పోటీలో నుంచి తప్పించబడిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది.

ఈ సంఘటన తర్వాత భావోద్వేగంతో రిటైర్‌మెంట్ ప్రకటించిన వినేశ్, ఇప్పుడు తిరిగి మళ్లీ మేటింగ్‌పై అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. తన క్రీడా జీవితాన్ని ఆపేయడానికి ఇది సరైన సమయం కాదని, ఇంకా దేశానికి శ్రేష్ఠ ఫలితాలు అందించగలనని భావించినట్లు తెలిసింది. తన కుటుంబం, కోచ్‌లు, అభిమానుల ప్రోత్సాహం కూడా ఆమె నిర్ణయం మారడానికి ప్రధాన కారణమైంది.

వినేశ్ మళ్లీ మ్యాట్‌పైకి రావడం భారత రెజ్లింగ్‌కు పెద్ద బలమే. రాబోయే పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన శిక్షణను త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఆమె సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.

# కోల్‌కతాలో 70 అడుగుల ఎత్తున మెస్సీ విగ్రహం ఆవిష్కరణ

కోల్‌కతా , డిసెంబర్ 12 , మనగళం, :

ప్రపంచ ఫుట్‌బాల్ మహానుభావుడు లియోనెల్ మెస్సీ భారత పర్యటనకు వచ్చిన సందర్భంగా కోల్‌కతా నగరం ప్రత్యేకోత్సాహంతో నిండిపోయింది. మెస్సీ ఇవాళ కోల్‌కతా చేరుకోనుండగా, ఆయన గౌరవార్థం నిర్మించిన 70 అడుగుల ఎత్తైన విగ్రహం లేక్ టౌన్ వద్ద ఆవిష్కరించడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. శ్రీభూమి స్పోర్టింగ్ క్లబ్ తయారు చేసిన ఈ విగ్రహం పూర్తిగా ఇనుముతో నిర్మించబడింది. మెస్సీ చేతిలో ఫిఫా వరల్డ్ కప్ ట్రోఫీ సన్నివేశాన్ని ప్రతిబింబించేలా విగ్రహాన్ని తీర్చిదిద్దారు. కళాకారుడు మాంటీ పౌల్స్ బృందం ఈ అభిరామ కట్టడానికి తుది పనులు చేసింది.

బెంగాల్ ప్రభుత్వం ప్రకారం, ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మెస్సీ విగ్రహం ఇదేనని పేర్కొంది. విగ్రహం పక్కనే మెస్సీ కుటుంబ సభ్యుల కటౌట్లు, స్టాచ్యూలను కూడా ఏర్పాటు చేశారు. మెస్సీ గోట్ టూర్‌లో భాగంగా కోల్‌కతా, హైదరాబాద్, ముంబై, న్యూఢిల్లీ నగరాల్లో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. కోల్‌కతా ప్రజలకు ఫుట్‌బాల్‌పై ఉన్న ప్రేమ దృష్ట్యా, ఈ విగ్రహ ఆవిష్కరణ వేడుకకు భారీగా అభిమానులు చేరుకునే అవకాశం ఉంది.



Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP.
Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.